ఆలయాలకు భద్రత కల్పించాలి

సుభాష్‌నగర్, అక్టోబర్ 19 : ఆలయాలపై దాడులు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్ అన్నారు. దేవతల విగ్రహాల ధ్వంసం, హిందువుల ఆధ్యాత్మిక ఊరేగింపులపై దాడి తదితర వాటిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన, దిష్టిబొమ్మ దహనం చేపట్టారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సీ ఉకుపలాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న

ఖలీల్‌వాడి, అక్టోబర్ 19 : హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌లో ఈనెల 21న సోమవారం తలపెట్టిన 57 ఉపకులాల నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ ఉకుపలాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండ బుచ్చన్న పిలుపునిచ్చారు. నిరసరకు ఎస్సీ ఉపకులాలు గోసంగి, మోచీ, బుడగజంగం, హోలియదాసరి, డక్కలి, చిందు తదితర కులాలవారు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. నగరంలో గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేశ్ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్' కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో సీఎం రేవంత్‌రెడ్డి ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారని, ఎస్సీ వర్గీకరణలో వెనుకబడ్డ ఉపకులాలను మాల, మాదిగ కులాలతో కలపకుండా ఎస్సీ–ఏ గ్రూప్‌లో చేర్చి 7 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం

క్రీడాకారిణులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి, అక్టోబర్ 19 : ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాలలో నిర్వహించిన 42వ జాతీయ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు పంజాబ్ జట్టుపై విజయం సాధించింది. జట్టులో సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడాకారులు గోక సాత్విక, గోక శ్రావిక కీలకపాత్ర పోషించి, బంగారు పతకాలు సాధించేందుకు కృషిచేశారని, సాత్విక బెస్ట్‌పిక్చర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ తిగుళ్ల నళిని తెలిపారు. విద్యార్థులను శనివారం పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వనిత, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

గోవూర్‌లో టీబీ పరీక్షలు

చందూర్ (మోస్రా), అక్టోబర్ 19 : మోస్రా మండలంలోని గోవూర్‌లో వైద్యసిబ్బంది గ్రామస్తులకు శనివారం టీబీ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో పలువురికి టీబీ పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి శేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మల వ్యాఖ్యలపై రైతుల కన్నెర్ర

పలు మండలాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం

ఏర్గట్లలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముప్కాల్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

కమ్మర్‌పల్లిలో మంత్రి తుమ్మల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముప్కాల్/ మెండోరా/ ఏర్గట్ల/ వేల్పూర్/ మోర్తాడ్/ భీమ్‌గల్/ బాల్కొండ/ ఆర్మూర్‌టౌన్ / నందిపేట్, అక్టోబర్ 19 : ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ నేతలు ఎడాపెడా హామీలు ఇచ్చి, అమలుచేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సీజన్‌కి రైతుభరోసా ఇవ్వలేమని తేల్చి చెప్పిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలకు నిరసనగా జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. రైతు భరోసా పంట ప్రారంభ సమయంలో ఇవ్వలేదని, పంటల కోతలు కూడా పూర్తయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముప్కాల్, మెండోరా మండలకేంద్రాల్లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, నాయకులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రాష్ట్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను నమ్మించి గొంతు కోస్తున్నదని మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి బద్దం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నర్సయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జైనొద్దీన్, యూత్ విభాగం మండల అధ్యక్షుడు మార నరేశ్ తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జైడి నాగధర్‌రెడ్డి, రేగుళ్ల రాములు, నీరడి భాగ్య, నోముల రవీందర్, డొల్ల రాజేశ్వర్, బబ్బూర్ ప్రతాప్‌రెడ్డి, పిట్ల సత్యం, మాజీ సర్పంచ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో తుమ్మల నాగేశ్వర్‌రావు దిష్టిబొమ్మను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. మోర్తాడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల అధ్యక్షులు కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, పర్స దేవన్న, బోగ ఆనంద్, సత్యనారాయణ, పాపాయి పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భీమ్‌గల్ పట్టణంలోని సుమంగళి చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు శర్మనాయక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గున్నాల భగత్, కౌన్సిలర్లు బొదిరే నర్సయ్య, లింగంనాయక్, తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నందిపేట్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ హుస్సేన్, మాజీ సర్పంచులు బాబూరాజ్, మనోజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

- **సిబ్బందికి సీపీ కల్మేశ్వర్ సూచన**

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ కల్మేశ్వర్

వినాయక్‌నగర్, అక్టోబర్ 19 : పోలీస్‌సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవారు సూచించారు. జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో శనివారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఉత్తర్వులు జారీ చేశారు. సమాజంలో పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు కోటేశ్వర రావు, బస్వారెడ్డి, ఆర్మూర్, బోధన్, స్పెషల్‌బ్రాంచ్, ట్రాఫిక్, ఆర్మూడ్ రిజర్వ్, సీసీఎస్, సీసీఆర్‌బీ ఏసీపీలు, సీఐలు,ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఏఆర్ఎస్సైలు, స్పెషల్ పార్టీ, హోంగార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలు కాపాడలేని సీఎం రాజీనామా చేయాలి

- **అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్**

వినాయక్‌నగర్, అక్టోబర్ 19 : రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన నేపథ్యంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించకుండా, శాంతియుతంగా ర్యాలీచేస్తున్న హిందువులపై పోలీసులు లాఠీచార్జి చేయడంపై మండిపడ్డారు. ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలనను గుర్తు తెచ్చే విధంగా రేవంత్ పాలన కొనసాగుతున్నదని పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

- **గణపతి సచ్చిదానంద స్వామి**

సుభాష్‌నగర్, అక్టోబర్ 19 : హైందవధర్మాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి అన్నారు. నగరంలోని గంగాస్థాన్ ఫేస్ –2లో ఉన్న ఉత్తర తిరుపతి క్షేత్రంలో శనివారం గణపతి హోమం, లలితా సహస్రనామ పారాయణంతోపాటు వకుళాంబ రాగ సాగర నాద చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ సంగీత నృత్యాలకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తిరుమలలో వకుళాంబమాత ఆలపించిన నాదచికిత్స అరుదైనదని, అపూర్వమైందన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టీ సంపత్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **కులగణనకు కసరత్తు** - ధర్పల్లి, అక్టోబర్ 19 : ప్రభుత్వం చేపట్టే కులగణనకు సంబంధించి కసరత్తులు ప్రారంభించినట్లు ఎంపీడీవో బాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే చేపట్టేందుకు టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, విధి విధానాల ప్రకారం సర్వే చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో కులగణన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.
- **రోడ్డు పరిశీలన** - ధర్పల్లి, అక్టోబర్ 19 : మండలకేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ –గోవిందపల్లి రోడ్డులో లోతట్టు ప్రాంతాల కాలనీలు బురదమయంగా మారాయి. కాలనీవాసులు ఈ విషయాన్ని ఎంపీడీవో బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన శనివారం పరిశీలించారు. తాత్కలికంగా రోడ్డుకు మరమ్మతులు చేపడుతామని కాలనీవాసులు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.
- **పంట విత్తనాల విక్రయాలపై అవగాహన** - ధర్పల్లి, అక్టోబర్ 19 : మండలంలోని రైతువేదిక భవనంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు యాసంగి పంట విత్తనాల విక్రయాలు, సరఫరాపై మండల వ్యవసాయాధికారి వెంకటేశ్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.
- **విద్యార్థులకు రక్తపరీక్షలు** - ఇందల్వాయి, అక్టోబర్ 19 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థులకు శనివారం రక్త పరీక్షలు నిర్వహించామని హెచ్ఎం లక్ష్మీనాథన్ తెలిపారు. బ్లడ్‌గ్రూప్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.
- **పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత** - సిరికొండ, అక్టోబర్ 19 : మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన తలారి గంగాధర్ తన ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఎస్సై రామ్ ఫోన్‌ను గుర్తించి, బాధితుడికి శనివారం అందజేశారు. కానిస్టేబుల్ రాకేశ్ పాల్గొన్నారు.

జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

రుద్రూర్/ జక్రాన్‌పల్లి, అక్టోబర్ 19 : రుద్రూర్ మండలంలోని లక్ష్మాపూర్ క్యాంప్ గ్రామంలో శనివారం ఆవులకు, గేదె దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇందులో పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని మనోహరాబాద్‌లో పశువులకు జూనియర్ వెటర్నరీ అధికారిణి శశిరేఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. గ్రామంలో 146 గేదెలు, 20 ఆవులకు టీకాలు వేశామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అనిల్, రాజ్‌కుమార్, పద్మారావు, గ్రామకమిటీ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమం పరిశీలన

సారంగాపూర్, అక్టోబర్ 19 : రూరల్ మండలంలోని పాల్దా గ్రామంలో శనివారం చేపట్టిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జగన్నాథాచారి పరిశీలించారు. పాడిరైతులు అజోల సాగుచేసుకోవాలని, తద్వారా దాణా ఖర్చులు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈనెల 15 నుంచి టీకాల పంపిణీ ప్రారంభమైందని, నవంబర్ 14వ వరకు కొనసాగుతుందని తెలిపారు. పాల్దా, తిర్మన్‌పల్లి గ్రామాల్లో 758 పశువులకు టీకాలు వేశామని డాక్టర్ బాబూరావు తెలిపారు. సిబ్బంది భాస్కర్, సత్యలింగం, శ్రీనివాస్, సజ్జద్, యూసుఫ్ పాల్గొన్నారు.

స్పెషల్ పార్టీ పోలీసులమని చెప్పి రూ.50 వేలు వసూలు

- **రోడ్డు పక్కన మద్యం తాగుతున్న వ్యక్తికి బెదిరింపు**
- **పోలీసులు కాదని తెలియడంతో బాధితుడి ఫిర్యాదు**

వినాయక్‌నగర్, అక్టోబర్ 19 : రోడ్డు పక్కన మద్యం తాగుతున్న వ్యక్తికి తాము స్పెషల్ పార్టీ పోలీసులమని చెప్పి రూ. 50 వేలు వసూలు చేసిన ఘటన రెండు రోజుల క్రితం నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలు... నగరానికి చెందిన నర్సాగౌడ్ మూడో టౌన్ ఏరియాలో రోడ్డు పక్కన మద్యం తాగుతుండడాన్ని అటువైపుగా వెళ్లిన పోకిరీలు గమనించారు. డబ్బులు వసూలు చేయాలని భావించి.. తాము స్పెషల్ పార్టీ పోలీసులమని, బహిరంగంగా మద్యం తాగినందుకు కేసు పెడతామని బెదిరించారు. డబ్బులు ఇస్తే కేసు లేకుండా చూస్తామని అన్నారు. దీంతో నర్సాగౌడ్ తన కుటుంబీకులను ఘటనా స్థలానికి పిలిపించి వారి ద్వారా రూ50 వేలు ఆ పోకిరీలకు ముట్టజెప్పారు. తనను బెదిరించి డబ్బులు వసూలు చేసింది పోలీసులు కాదని తెలుసుకున్న బాధితుడు.. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

ఎలుగుబంటి సంచారం..

- **భయాందోళనలో ఠాణాకలాన్ గ్రామస్తులు**

ఎడపల్లి, అక్టోబర్ 19: మండలంలోని ఠాణాకలాన్ గ్రామశివారులో మూడు రోజులుగా ఎలుగు బంటి తల్లి, పిల్ల గ్రామస్తులకు కనిపించడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. ఎలుగు బంటి సంచారంపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు ప్రవీణ్, నవీన్, జయరాజ్, ప్రతాప్ మూడు రోజుల నుంచి స్పెషల్ టీం ఏర్పాటు చేసి గస్తీ కాస్తున్నట్లు తెలిపారు. ఎలుగుబంటి రోడ్డుపై ఆరబోసిన ధన్యం గింజలను తినడానికి ఠాణాకలన్ శివారు నుంచి జానకంపేట్ లక్ష్మీ నరసింహ ఆలయం దిక్కున తిరుగుతున్నట్లు కాలి గుర్తులను గుర్తించినట్టు అధికారులు చెప్పారు. గ్రామస్తులు భయపడవద్దని త్వరలోనే ఎలుగు బంటిని పట్టుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు

రామన్నపేట్‌లో సైన్స్ రూమ్ ప్రారంభం

వేల్పూర్, అక్టోబర్ 19 : మండలంలోని రామన్నపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ రూమ్‌ను ఎంఈవో రేణుక శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన మల్లేశ్ 10 కంప్యూటర్లు, ఫర్నిచర్‌ను వితరణ చేశారని, పాఠశాల అభివృద్ధికి సహకరించిన మల్లేశ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న, రామన్నపేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 19 : పట్టణంలోని మామిడిపల్లిలో గల కస్తూర్బా పాఠశాల, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం పరిశీలించారు. పాఠశాలలు, పాఠశాల గదులు, వంటశాల గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, అలాగే విద్యార్థుల కోసం పాఠశాలలో ఆరోగ్య క్యాంపులను నిర్వహించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

SITE FOR SALE

★EAST ఫేసింగ్ 40ft Road గా గల 158 చదరపు గజముల స్థలం అమ్మకమునకు కలదు. హౌసింగ్‌బోర్డ్ బృందావన్ కాలనీ, కామారెడ్డి సెల్: 9618126122, 7981741155

NTZ-334409

CHANGE OF NAME

★I, POKAR CHANDRESH PATEL (Old Name) Changed my name as CHANDRESH PATEL (New Name) S/o. VASANTH PATEL R/o. H.No. 1-4-360/13/A/1, Saraswathi Nagar, Bodhan, Nizamabad. (T.S.)

NTZ-334414

WANTED

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.

NT-334839-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. మరిన్ని వివరాలకు 040/- మాత్రమే. "పెరుగు మార్కెట్" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు రూ.50/- మాత్రమే GST వర్తించును

CHANGE OF NAME

★I, SHAIKH MOHAMMAD NISAR MOHAMMED ABDUL NABI (Old Name) Changed my name as MOHAMMAD NISAR (New Name) S/o. MOHAMMAD ABDUL NABI, R/o.H.No. 1-4-514, Sharbati canal, Bodhan, Nizamabad (T.G.)

NTZ-334412

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.

NT-336725-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

నవీపేట, అక్టోబర్ 19 : మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం బినోలా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బాధితులు గత ఏడాది జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత కార్యాలయంలో దవాఖాన బిల్లులను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని సొసైటీ చైర్మన్ తెలిపారు. మంజూరైన చెక్కులను గ్రామానికి చెందిన ఓర గంటి లక్ష్మి, వర్షకొండ రాజుబాయి, తోట శ్రీలత, సోనాల రాధకు అందచేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్సీ కవితకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇందల్వాయికి చేరుకున్న అయ్యప్ప మాలధారుల పాదయాత్ర

ఇందల్వాయి, అక్టోబర్ 19 : అయ్యప్ప మాలధారులు బాసర నుంచి శబరిమలకు చేపట్టిన మహాపాదయాత్ర శనివారం ఇందల్వాయి మండలకేంద్రానికి చేరుకున్నది. మాలధారులకు ఇందల్వాయికి చెందిన గురుస్వాములు బీరేశ్, జ్ఞానేశ్వర్, సుధాకర్ యాదవ్, జంగం రమేశ్ తదితరులు స్వాగతం పలికారు. స్థానిక సాయిబాబా ఆలయంలో వారు బస చేశారని, ఆదివారం ఉదయం 5 గంటలకు పాదయాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. సుమారు 60 మంది మాలధారులు సునీల్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపాదయాత్ర చేపట్టారని తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

ఎడపల్లి, అక్టోబర్, 19 : మండల కేంద్ర శివారులోని బ్రిడ్జి వద్ద ఓ మృతదేహం లభ్యమైనట్టు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఆ యన తెలిపిన వివరాల ప్రకారం.. ఎడపల్లి శివారులో బ్రిడ్జి వద్ద కుళ్లిపోయి గుర్తించలేని స్థితిలో ఓ గుర్తు తెలియని మృతదేహం ఉండడాన్ని గమనించిన గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ ఎడపల్లి గ్రామ కార్యదర్శి నాగరాజు గౌడ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఆయన ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని చూసి ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

జాన్కంపేట్ గ్రామ శివారులో..

ఎడపల్లి, అక్టోబర్ 19 : మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల సీటీసీ ట్రైనింగ్ సెంటర్ ముందు ఉన్న చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహిళ మృతదేహం వయస్సు సుమారు 60 ఏండ్లు ఉంటుందని వెల్లడించారు. జాన్కంపేట్ గ్రామానికి చెందిన మహేశ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

పొతంగల్, అక్టోబర్ 19 : మండలంలో శనివారం అకాల వర్షం కురిసింది. రైతులు కల్లాల్లో, రోడ్డుపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. కష్టించి సాగుచేసిన పంట వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దళారులకు అమ్ముకుందామనుకుంటే వడ్లు తక్కువగా ఉన్నాయని నిరాకరిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి/ ఇందల్వాయి, ముప్కాల్, అక్టోబర్ 19 : డిచ్‌పల్లి మండలంలోని బీబీపూర్, ఖిల్లా డిచ్‌పల్లితోపాటు ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర